# అత్తయ్య

"ఏం? ఈ రోజు బ్యాంకి లేదా?"

"లేదు సార్! యివ్వాళ మహా శివరాత్రి, శెలవుగాదటండీ?"

చెక్కు మార్చుకురావాలని తీరా బ్యాంకికి వెళ్తే గేటులోనే చెప్పాడు వాచ్ మన్.

మహా శివరాత్రి! మహా శివరాత్రి! నా హృదయం కంపించిపోతూంది. భయంకరంగా వినిపిస్తూన్న సముద్రుడి ఘోషకు పదిహేను సంవత్సరాల జీవితానుభవాల తాలూకు చీకటిముసుగులు చెరిగిపోతున్నాయ్. ఉవ్వెత్తుగా లేచిపడ్తూన్న కెరటాలు వుప్పొంగిపోస్తూన్న మధురస్మృతుల్ని రెచ్చగొట్టున్నాయ్. పదిహేను సంవత్సరాల జీవితం అడుగున దాగివున్న అమర స్మృతులు కళ్ళెంలేని గుర్రాల్లా స్వారి చేస్తూన్నాయ్. నిర్మలమైన వినీలాకాశపు హృదయంలోకి నల్లటి పొగను విడుస్తూ, హార్బరులో వున్న నౌకల తాలూకు చిమ్నీలు ఏటవాలుగా తొంగిచూస్తూన్నాయ్. హార్బరు రోడ్డునుంచి పారిస్ కార్నర్ మలుపు తిరిగానో ఎదురుగా హైకోర్టు న్యాయస్థూపం, లైట్ హౌస్ విడిపోతూన్న తెల్లటి మబ్బు తునకల్ని ఆప్యాయంగా ఆహ్వానిస్తూన్నాయ్.

పక్కగా, ఆరంతస్థుల ప్యారిస్ బిల్డింగ్ భూతంలా మీదకు విరుచుకుపడ్తూన్నట్టుంది! ఆ వాతావరణంలో భౌతికంగాను మానసికంగానూ ఎంతో చిన్నవాణ్నయి పోతూన్నట్టుగా అనిపించింది. మలుపు తిరుగుతూ ట్రాం— 'గర్ - గర్' మని చేస్తూన్న ధ్వనికి నా స్మృతిపథంలో పదిహేను సంవత్సరాలుగా, చలనరహితంగ పడివున్న రంకులరాటం కదిలింది 'ఒర్ - ఒర్' గిర్రున తిరిగిపోతూంది — గుర్రం ఏనుగూ, వుయ్యాలా, వొంటె, విమానం రయ్యన తిరిగిపోతూన్నయ్. కోటిమీద తిరునాళ్ళో తిరుగుతూన్న రంకులరాటాన్ని విచిత్రంగా చూస్తూ మాణిక్యం పక్కన కూచున్న నేనూ, నా తొమ్మిదేళ్ళ వయసూ, పొట్టిలాగూ, కొత్త చొక్కా, ఏడున్నరణాల చిల్లరా మళ్ళీ నాకొచ్చేసినయ్.

* * *

"అమ్మగోరూ! అబ్బాయిగోర్ని నా యెంట పంపండి?"

"అయితే, మళ్ళీ జాగ్రత్తగా తీసుకొస్తావా?"

"ఓ! నా సంగతి మీకు తెలవదాండీ అమ్మగారూ!"

"ఏంరా? అబ్బాయ్! మాణిక్యం వెంటట వెళ్తావా?" అమ్మ అడిగీ అడగడంతోటే తలగిర్రున వూపేశాను. తిరునాళ్ళకు వెళ్ళాలని కొండంత ఆశతో కూర్చున్న నాకు మాణిక్యం తనతో తీసుకెళ్తా ననగానే ఎంతో సంతోషం వచ్చింది. పని మనిషి మాణిక్యం మీద నా కంతవరకూ వున్న తేలిక భావం ఎగిరిపోయింది. ఆడు అడవాళ్ళందర్లోకి మంచివాళ్ళెవరని నన్నడిగి వుంటే మాణిక్యం అనేసేవాణ్ని. నన్ను తిరునాళ్ళకు తీసుకెళ్ళడాని కెవరు దొరుకుతారా అని పొద్దుట్నించీ ఎదురు చూస్తున్న మా అమ్మకు మాణిక్యం వచ్చి ఆమాట అడగ్గానే మనసు కుదుటపడింది. పనిమనిషితో పంపటానికి మొదట్లో కొంత సంకోచించినా, కొడుక్కు కోటయ్యస్వామి దర్శనం చేయించాలనే ఆకాంక్ష ఆ భేదకా ఆమెను పురికొల్పి వుంటుంది. కొండంత సంబరం వూరికి రెండు మైళ్ళల్లో జరిగిపోతూంటే యింట్లో దిగులు దిగులుగా కూర్చున్న నన్ను చూసి మాతృ హృదయం సహించలేక పోయిందేమో. జ్వరంతో బాధపడ్తూ కూడా ఆ యిల్లూ, [illegible] తిరగాచ్చి [illegible] కూర్చుంది. అట్లా జ్వరాలలో మునిగి [illegible]స్తూన్న ఆమె మాణిక్యం వచ్చి నన్ను తీసుకెళ్తా ననగానే కళ్లు చారడంతేసి చేసుకొంది.

"ఏమేవ్! భద్రంగా తీసుకెళ్ళి, తీసుకు రావాలి సుమా! చూడు, బాబూ! మాణిక్యాన్ని వదిలెక్కడికీ వెళ్ళకూడదు. అది చెప్పినట్టే వినుకోవాలి" అని హెచ్చరించి అమ్మ అర్ధరూపాయి బిళ్ల తెచ్చి నా జేబులో వేసింది. ఏదులంఘణాలతో వున్న అమ్మకు పంచదార చిలకలమీద మనసయింది కాబోలు! వచ్చేప్పుడో కణాడు తీసుకు రమ్మంది.

మాణిక్యం, నేనూ, చేయీ - చేయీ పట్టుకొని చకచకా నడుస్తూన్నాం. సూర్యుడు నెత్తి మాడుస్తూన్నాడు, మాడు చిటపటలాడ్తూంది. కింద భూమి పెచ్చుగా తెగుల్తూంది. నా పక్కన మాణిక్యం - గుండ్రంగా బొద్దుగా మాణిక్యం - వయ్యారంగా కదుల్తూంది. తొమ్మిదేళ్లయినా నిండని నా బుద్ధికి నిండు యవ్వనపు పొంగులో వున్న దాని అవయవాల కదలిక చూస్తూంటే దానితోపాటు నడవలేకపోయాననే నిరుత్సాహం తప్ప యింకేం తోచివుండదు.

కోటయ్యస్వామి తిరునాళ జరిగే ప్రదేశం సరిగా మా వూరికి రెండు మైళ్లు వుంటుంది. ఒకానొకప్పుడు, ఎర్రరాతి క్వారీ దిబ్బల్లో వో పరమశివభక్తునికి వొక శివలింగం దొరికిందట! ఆ భక్తాగ్రేసరునకు పరమేశ్వరుడు కలలో కన్పించి కోరిన ప్రకారంగా - ఆ క్వారీ గుంటల్లో ఆ శివలింగం దొరికినచోట - కోటయ్యస్వామికి ఆలయ నిర్మించటం జరిగిందట! అప్పట్నుంచీ ఏటేటా మహాశివరాత్రి తిరునాళ్ళు జరుగుతూ వున్నయ్. ఆ చుట్టుప్రక్కల గ్రామాలవాళ్ళంతా 'కోటిమీద తిరునాళ' అనడం పరిపాటయిపోయింది.

కోటదారిమీదుగా రోడ్డున తిరిగిపోతే రెండున్నర మైళ్ళుంటుంది. డొంకదారిన వెళ్తే రెండుమైళ్ళే వుంటుంది. రకరకాల ప్రభలు రోడ్డుమీద చింతచెట్లను వొరుసుకుంటూ పోతూన్నాయ్. ప్రభ చివర్లో తగిలించివున్న రాగిచెంబులు ఎర్రటి ఎండలో తళతళా మెరుస్తూన్నయి. ప్రభలకు కట్టివున్న గంటలు ఘణఘణా మ్రోగుతూంటే భక్తకోటి ముక్తకంఠంతో అంటూంది— ఏడుకొండలవాడా! రమణా! చేదుకో కోటయ్యా—చేదుకో

చకచకా నడుస్తూన్న మాణిక్యం

"వనశ్రీ"

...ను ఆగి; సాగిపోతున్న ప్రభలవైపు చూసి చెంపలు వేసుకొంది. వినమ్రతతో రెండు చేతులూ పైకెత్తి — ఏడు కొండల వాడా! వెంకటరమణా! మమ్మేలుకో కోటయ్యా—అంది. నావైపు తిరిగి — "బాబూ! కోటయ్యసామిని మొక్కు!" అంది. మాణిక్యం చెప్పినట్టే చేశాను.

ఊరిబయటవున్న మస్తాన్ కొట్లో అర్ధణా యిచ్చి మాణిక్యం రెండు కిళ్లీలు కొంది. తనొకటేసుకుని, నాకొకటిచ్చింది. నోరు పట్టకుండావున్న ఆ కిళ్లీ నములుతూంటే ఎర్రటి వూటకారి నా తెల్లటి చొక్కా మరకలయింది. అది చూసి మాణిక్యం తన పైటచెంగుతో, నా బుగ్గల్ని, చొక్కాను తుడిచింది. "నీ నోరెంత బాగా పండింది బాబూ?" అంటూ మాణిక్యం తన ఎర్రటి పెదాల్ని నా పెదవులకు కలిపి గట్టిగా ముద్దుపెట్టుకొంది. అది అలా చేస్తూంటే నాకు వూపిరి సలపలేదు. పైగా, అది ఎంగిలి నాకు పులుముతూందన్న కోపంకొద్దీ దాని పట్టునుండి విడిపించుకొన్నాను. దాని పెదవులు, నా బుగ్గల పైనా పెదవులపైనా వదలిన ఎర్రటి ఎంగిలి మరకల్ని చేత్తో తుడుచుకొన్నాను. తుడుచుకుంటూన్న నన్ను చూసి అది నవ్వుతూంటే నాకు రోషం పెనవేసుకొచ్చింది. వడువుగా వెళ్లి మాణిక్యం నల్లంచు పచ్చకోక కుచ్చిళ్లు పట్టుకొని నా ముఖానవున్న ఎంగిలంతా తుడుచుకొన్నాను. మాణిక్యం కిలకిలా నవ్వుతూ నన్ను దగ్గరగా లాక్కొని పైకెత్తుకొని నా బుగ్గపై మెల్లిగా కొరికింది. దాని సన్నని కంఠాన్ని కౌగలించుకొని ఎత్తైన మెత్తని రొమ్ములమీద వ్రేలాడుతూన్న నన్ను కిందకుదించి—

"బాబూ! తొందరగా ఎల్దాం పద! కోటయ్యసామి దర్శనం చేసుకోవద్దూ?" అంటూ నా ఎడంచేతిని తన కుడిచేత్తో పట్టుకొని చకచకా నడక సాగించింది. నోట్లో వున్న కిళ్లీ నములుతూ, తల్లోంచి తంపలపైగా కారుతూన్న చెమటను తుడుచుకుంటూ, తిరునాళ్లు చూడబోయే వాటిని మనసులో చిత్రించుకొంటూ కొద్దిపాటు పరుగులో — మాణిక్యం వెంట నడుస్తూవున్నాను.

దొంగలతోపు దగ్గరకు రాగానే రోడ్డు దిగి డొంకనే నడుస్తూన్నాం. రోడ్డు దిగగానే మా పెదనాన్నగారి జీతగాడు వెంకటేసు మమ్మల్ని కలుసుకొన్నాడు.

"ఏం? మాణిక్యం! యియ్యాలదాకా వుండావేం? ఇంతగ్గిలో నడుత్తావుండావ్"

మాణిక్యం మాట్లాడకుండానే వాడి వంక వోసారి చూసి, వుసిగా నడుస్తూంది.

"సిన్నబాబుగోర్ని కూడా రెంటేసుకొత్తన్నావ్! ఎంటీ గిరాకీ?" మాణిక్యానికి పక్కగా వస్తూ అన్నాడు వెంకటేసు.

మాణిక్యం మాట్లాడకుండానే, రెండో పక్కనున్న నన్ను, వాడికీ, తనకూ మధ్యగా తీసుకుంది. దూరంగా కనపడ్తూన్న తిరునాళ పందిళ్ళు, దుకా






MANUFACTURERS
THE INDIA CANNING INDUSTRIES LTD.
VIJAYAVADA-2

For Madras City
Sovereign Sales Agency Ltd.,
1-12 Second Line Beach, Madras 1

ఆంధ్రవాఙ్మయ చరిత్ర
వెల రు 2-0-0 లు,
తపాలాఖర్చు ప్రత్యేకము

శ్రీమదాంధ్ర
మహాభారతము
ఉద్యోగపర్వము
ఆంధ్రగ్రంథమాల,
నెం. 7, తంబుచెట్టి వీధి, మద్రాసు.

నారసింహ లేహ్యము
బంగారు చేర్చబడినది. మేహ ము, నిస్సాక్త, నిస్సత్తువ శుక్ల నష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—
20 తు॥ డబ్బి రు. 3-4-0 పోస్టేజి 12 అ.
పి. సి. ఏ. & కంపెని. "ఆయుర్వేదసమాజం" పెరిదేపి-నెల్లూరు జిల్లా.

జాలు, ప్రభలూ నాలో వుత్సాహాన్ని రేకెత్తిస్తున్నాయి.

"ఓస్! నీ...పలుకే బంగారమైందేమే చిలకోయ్?"

"ఎందుకయ్యా పలికేది?" మాణిక్యాం పక్కగా — నామీదగా — వాణ్ని వోరగా చూస్తూ అంది.

"అద్గంతుకే? చిలకా!" వెంకటేసు గాడు బొడ్లోవున్న వెండిరూపాయితీసి ఖంగున మోగించి మళ్లా బొడ్లో దోపుకున్నాడు.

"అదిసరేకాని, యిప్పుడుదాకా ఆ దొంగల్తోపులో కూకోని ఏం చేత్తుండట్టు? వోరికోసం సూత్తుండావురా? దొంగ సచ్చినోడా! నవ్వుతూ అంది మాణిక్యాం.

"నీకు తెలియందేముంది లేవే చిట్టెమ్మా?" వెంకటేసుగాడు మాణిక్యాం వీపున వొక్కటి చరిచాడు.

"అసుంటకుండబ్బియ్యోయ్! నేనసలు మంచి దాన్ని కాను." కళ్లెర్రచేసి అంది మాణిక్యాం.

"సర్లేవే; నీ మొగుడు కొండిగాడేడే?"

"కోటప్పకొండ కెళ్ళిండు."

"మరి, నువ్వెల్ల లేదేమే?"

"సచ్చినోడు తీసుకెళ్లందే?" వుసూరు మంటూ అంది. మాణిక్యాం మొగుడిమీద నాకు బలే చెడ్డకోపం వచ్చింది. కొండిగాడు దాన్ని కొండకు తీసుకెళ్తే నన్నెవరు తీసుకెళ్ళేవారు? అయితే, కొండిగాడు మంచివాడే. మంచిపని చేశాడు.

"పుల్లాంగారి అచ్చాంను యెంటేసు కెళ్ళాడంటగా?"

"ఏం చచ్చాడో, ఎదవ సచ్చినోడు." నిట్టూరుస్తూ అంది మాణిక్యాం. బలే పని చేశాడులే అనుకున్నా నేను.

"ఎదవ ఎట్టపోతే నీకేం తక్కువ లేవే?" వెంకటేసుగాడు కోరమీసం మెలేశాడు. పైపంచ తలకు చుట్టుకొన్నాడు.

"ఓస్! దీన...నిలవడంలేదే" అంటూ బొడ్లోనుంచి రూపాయితీసి మాణిక్యానికి యివ్వబోయాడు.

"ఓయ్! నాకెందు కయ్యోయ్?"

రూపాయలు యిస్తూంటే వద్దంటుందేం పిచ్చిముండ. రూపాయిపెడ్తే ఎన్ని కొనుక్కోవచ్చు! దానిమీద బలేకోపం వచ్చేసింది.

"పరవాలేదులే — స్స! వుంచుకో." వెంకటేసుగాడు మాణిక్యాం చేతులో బలవంతంగా పెట్టాడు. వెంకటేసుగాడు ఎంత మంచోడు!

వెంకటేసుగాడు ఏమేమో మాట్లాడుతూ మధ్యమధ్య బూతులు కూస్తున్నాడు. మాణిక్యాం వింటూ అప్పుడప్పుడూ సన్నగా నవ్వుతూంది. అదంతా వాడు తిడుతూంటే అదెందుకు నవ్వుతూందో నాకు అర్థం కాలేదు. దాన్ని వాడలా తిడుతూన్నప్పుడల్లా వాడిమీద నాకు చెడ్డకోపం వచ్చేది. మాణిక్యాం, నేనూ వాణ్ని వదలిపెట్టిపోతే బావుంటుందనిపించింది. అయితే, వాడు యిచ్చిన రూపాయి కొస్తాలాక్కుంటాడేమో నని భయం వేసింది.

ముగ్గురం డొంకమలుపు తిరిగి రోడ్డు ఎక్కి నడుస్తున్నాం. ఉత్సవం జరుగుతూన్న ఆ చోటంతా ఎర్రదుమ్ముతో నిండిపోయింది. ఆ రొదకు చెవులు చిల్లులు పడిపోతూన్నాయ్. గుడిచుట్టూ విశాలంగా తాటాకుపందిళ్ళు వేసి వున్నయ్. గుడి ముందు రకరకాల ప్రభలు విడిచివున్నయ్. రోడ్డుకు రెండు వైపులా దుకాణాలు, మధ్య మధ్య మంచినీటి చలవపందిళ్లు ఉన్నయ్. గుడికి కుడిపక్కగా కొబ్బరికాయలదుకాణాలు ఎడంపక్కగా చెరుకు దుకాణాలూ బారులు తీర్చివున్నయ్. వాటికి కొంచెం దూరంగా రంకులరాటాలు, బొమ్మలాటలూ, లాటరీలూ వున్నయ్. అవి చూస్తూంటే నా కాళ్ళల్లోకి ఎక్కడలేని సత్తువా వచ్చినట్టయింది. నా కుడిచేతిని పట్టుకున్న మాణిక్యాన్ని లాగుతూ తొందరగా నడుస్తున్నాను. మా వెనకగా వెంకటేసుగాడు నడుస్తూన్నాడు. ఒక కానీ పెట్టి వొకబూర, యింకో కానీ యిచ్చి తిమ్మిరిబిళ్లలూ కొన్నాను. మాణిక్యాం పోట్లాడబట్టి వాడు ఎనిమిది బిళ్లలిచ్చాడు. లేకపోతే ఐదే యిచ్చేవాడు.

సోడాబండి దగ్గరికి తీసుకెళ్ళి వెంకటేసుగాడు మూడుసోడాలు కొట్టించాడు. సోడా కొట్టూంటే మాణిక్యాం చెవులు మూసుకొంది. నేనేమో వులిక్కిపడ్డాను. ఎంకటేసుగాడు అసలు భయపడనేలేదు. అబ్బ! ఎంతమోత మోగింది — కీస్ మఖి!

సోడా తాగుతూంటే నాకు రెండుసార్లు గోలీ అడ్డం పడ్డది. మాణిక్యాం దాన్ని వేల్తో పొడిచేప్పటికల్లా బుస్సన లోపలికి పోయింది. మూడోసారి పొగరు ముక్కుల్లోకిపోయి కొలమారింది. నే తాగగా వదిలి పెట్టింది మాణిక్యాం గుటుగుటా తాగింది. ఎక్కిలాలే నా యెంగిలి తాగిందని గంతులువేశాను. వాడు సోడాకాయ కాయా వొక్క గుక్కన తాగేశాడు.

జనాన్ని తోసుకుంటూ రంకులరాటం దగ్గరికెళ్లాం. గర్ — గర్ — అంటూ రంయ్యిన తిరుగుతూంది రంకులరాటం. గుర్రం, ఏనుగూ, వొంటె, విమానం, వుయ్యాలా తుర్రున వస్తూన్నయ్. ఝుర్రున పోతూన్నయ్. ఎక్కి తిరిగేవాళ్లు,

కేకలూ, యీలలూ వేస్తూన్నారు. రంకులరాటం తిప్పుతూ పాడుతూన్నారు– "చల్ మోహనరంగా;– నీకు నాకు జోడు కలిసే పదరా పోదాం."

"మాణిక్యం? రంకులరాటం ఎక్కుదా మంటే?" అన్నాడు వెంకటేసుగాడు.

"అమ్మో! నాకు భయమేత్తది." అంది మాణిక్యం పమిట చుట్టుతిప్పి దోపుకుంటూ.

"భయమేం బయమే? అట్టా అయితే ఉయ్యాల్లో కూకుందాం" అన్నాడు.

మాణిక్యం – "బాబూ! నువ్వుకూడా ఎక్కుతావా?" అంది.

"వో!" అంటూ మెల్లిగా తలూపాను, లోలోపల భయపడ్తూనే.

ఉయ్యాల్లో – మాణిక్యానికి, వెంకటేసుగాడికి మధ్యగా కూర్చున్నాను.

రంకులరాటం తిప్పుతూ, – 'నీకూ నీ వారు లేరూ, – నాకూ నావారులేరు. చల్ మోహనరంగా – నీకు నాకు జోడుకలిసే – పదరా పోదాం–' పాడుతూన్నారు అరె! మాణిక్యానికి కూడా వచ్చుట్టుందీపాట. పాడుతూంది.

'కాయ్ రాజా! కాయ్! కానీ – కానీ; ఎక్కూ; ఎక్కూ – వొంటే, గుర్రం, వుయ్యాలా – ఏనుగూ, యిమానం– ఒకటీ, – రెండూ – మూడూ –' గిర్రున తిరుగుతోంది రంకులరాటం. హోయ్! హోయ్! అంటూ, యీలలు వేస్తూ వెంకటేసుడుగాడు బుజా లెగరేస్తున్నాడు. యీలలూ, 'తిప్పూ, తిప్పూ!' అంటూ కేకలూ, మోగిపోతూన్నాయ్.

గుడీ, పందిళ్ళూ, దుకాణాలూ, ప్రభలూ, జనం – అంతా నా కళ్ళలో గిర్రున తిరిగిపోతున్నాయ్. ఆకాశం కిందికీ, భూమి పైకీ పోతూన్నట్టుగావుంది. నా కళ్ళు గిర్రున తిరిగిపోతూన్నాయ్. మసకలు కమ్మిపోతూన్నాయ్. మాణిక్యాన్ని గట్టిగా వాటేసుకున్నాను. మాణిక్యం నాపైగా వంగి వెంకటేసుగాడ్ని పెనవేసుకుపోయింది. వాడు దాన్ని గట్టిగా పట్టుకొన్నాడు.

రంకులరాటం దిగి గుడివైపు వెళ్లాం. కోటయ్యస్వామిని చూడాలనే కోర్కె నాలో గిలిగింతలు పెట్తూంది. అమ్మకు జబ్బు నయంచేయమని కోటయ్యస్వామిని వేడుకోవాలి. కొబ్బరికాయ కొస్తే అమ్మకు జ్వరం తప్పకుండా నయంచేస్తాడు...

జనాన్ని తోసుకుంటూ, సందుచేసుకొని మెల్లగా చేయీ, చేయీ పట్టుకొని నడుస్తూన్నాం.

గుడికి దగ్గరగా వెళ్లేకొద్దీ వత్తిడి ఎక్కువై పోతూ వుంది. జనం గుంపులు గుంపులుగా తోసుకు వస్తూన్నారు. మాణిక్యం మీదకు మరీ మరీ తోసుకొస్తున్నారు. దాని మీదకు పడ్తూన్న వాళ్ళను వెంకటేసుగాడు పక్కకు నెట్టేస్తున్నాడు. ఆ వత్తిడికి నా కాళ్ళు నలిగిపోతూన్నయ్. ఒక్కసారిగా జనం గలిబిలిగా అరుస్తూ వొకళ్ళ నొకళ్లు పడతోసుకున్నారు. ఆ తోపిడిలో నేను కిందపడిపోయాను. నా పక్కగా బెదరిపోయిన వొక ఎద్దు తలవంచి తోకపైకెత్తి పరిగెత్తి పోతూంది! కొంచెంలో తప్పకొన్నాను. లేకపోతే తొక్కివేసేదే! లేచి నుంచొని దుమ్ముదులుపుకుంటూ మాణిక్యంకోసం వెతికాను. ఆ చుట్టు ప్రక్కల ఎక్కడా కన్పించలేదు. అప్పుడే మళ్ళీ జనం చుట్టూ కమ్ముకువస్తూన్నారు. 'మాణిక్యం – మాణిక్యం – వొచ్చేయ్. మాణిక్యం.' అని బిగ్గరగా అరిచాను. అరుస్తూనే జనాన్ని తోసుకుంటూ గుడివైపు వెళ్లాను; ఆ పక్కనేవున్న కొట్లో మూగుకొన్నుపెట్టి పీచుతీసి వున్న కొబ్బరికాయ కొన్నాను. కొబ్బరికాయ తీసుకొని, జనం కాళ్లమధ్యగా సందుచేసుకొంటూ గుళ్లోకి వెళ్లాను. జనం ముందుకూ, వెనక్కూ నెట్తున్నారు. ఈసారి వెళ్ళడం మరీ కష్టమైంది. కొబ్బరికాయ వోచేత్తో ట్టుకొని మరో చేత్తో జనాన్ని నెట్టుకోపవాల్సి వచ్చింది. ఆడవాళ్ళు కన్పించిన పుడల్లా మాణిక్యం ఏమోనని ముఖం వెతికిచూస్తూవున్నాను. మాణిక్యం లాగా, లావుగా, పచ్చకోక కట్టుకున్న వాళ్ళుకూడా మాణిక్యం కాకపోయేసరికి దానిమీద కోపం ఏడుపూ వచ్చేయ్. కోటయ్య స్వామిని చూడబోతున్నా నన్న వుత్సాహం, దేముడిమీది భక్తీ అన్నిటినీ మరిపించివేస్తున్నయ్. ఇంత పెద్ద కొబ్బరికాయ దేముడికి కొస్తే అమ్మకు జ్వరం తప్పకుండా నయంచేస్తాడు అనుకుంటూ స్వామిదర్శనంకోసం ఆ గుంపులో పడి పెనగులాడ్తూ వున్నాను. ఫట్! ఫట్! మని కొబ్బరికాయలు కొట్తూన్న ధ్వని వినిపిస్తూంది. పైన వేలాడుతున్న గంట ఎడతెరిపిలేకుండా మోగుతూంది. "చేదుకో కోటయ్యా! శంభోశంకర! హరహరా...' అంటూ ఆలయమంతా ప్రతిధ్వనించిపోతూంది. కాళ్ళకింద ప్రవహిస్తూన్న బెల్లం పానకం కాళ్ళకు అతుక్కొని కాళ్ళు జిగటలు తేలుతూన్నాయ్. హరహరా! అంటూ నా వెనకున్న జనం వొక్క తోపు తోశారు. అదృష్టంకొద్దీ ఆ వూపుకు గర్భగుడిద్వారం దగ్గర కొచ్చిపడ్డాను. చీకట్లో నిగనిగా మెరిసిపడుతూన్నాడు కోటయ్యస్వామి. దణ్ణం పెట్టాను. కొబ్బరికాయ కొటబోయేసరికి చేతిలో కొబ్బరికాయ


ఒక గంటలో యౌవ్వనము

**కామస్తంభన**

ధాతుపుష్టి. సంసారసుఖము విచ్చుటలో సాటిలేనిది. విరాళచెందిన వృద్ధులయందు శక్తి. ఉత్సాహము విచ్చును. రు. 2-8-0

మదన మంజరి ఫార్మసీ

184, చైనా బజారురోడ్డు, మద్రాసు. బెజవాడ–శ్రీనివాస మెడికల్ హార్సు పార్కు రోడ్డు, రాజమండ్రి—ఈశ్వరదాస్ & కో. మెయిన్ రోడ్డు. నెల్లూరు ఆర్యన్ ఫార్మసీ.

రు 1000 బహుమానం

**లెప్రసీ క్యూర్**

(రిజిష్టర్డు)

కుష్టు, బొల్లి, సుఖరోగాదులకు గ్యారంటీ చికిత్స.

అన్ని భాషలలోను కేటలాగు ఉచితం.

**లక్ష్మీ అండ్ కో**

(రిజిష్టర్డు)

H. O. వాల్తేరు, ఆర్. యస్.

బ్రాంచీలు:

2/135 బ్రాడ్వే, మదరాసు.

గాంధినగర్, విజయవాడ.

కటక్, సికింద్రాబాదు,

రాజమండ్రి etc.

**నపుంసకతైలం**

అంగ నరములు బలహీనతచెంది చిన్నదైన, తిర్గి యథాప్రకారమై పూర్తి సౌఖ్య మనుభవించుటకు 45 యేండ్ల ప్రఖ్యాతి చెందినది.

1 సీసా రూ. 10/కల్దార్ వి.పి.రూ 1-0-0. ఆర్డరుతో రు 1/- పంపవలెను.

డా॥ రత్నం సన్స్ మెడికల్ హాల్

మలకపేట బిల్డింగ్స్,

హైద్రాబాద్, దక్కన్.

32 సంవత్సరముల అనుభవముగల
రెడ్డి అండ్ కో., వారి (రిజిష్టర్డు)
కుష్టు, బొల్లి, సుఖ రోగోది
చికిత్సలకు నేడే సంప్రతించుండి.
నకలు మందులు చూసి మోస పోకుడు.
అన్ని భాషలలో కేట్లాగు ఉచితము.
హెడ్ ఆఫీస్: రెడ్డి అండ్ కో.,
గోపాలపురం.
(తూర్పు గోదావరి)
బ్రాంచిలు:- నెల్లూరు, బెజవాడ, రాజమండ్రి
సికింద్రాబాద్, విశాఖపట్నం, బరహంపురం,
మొదలగు పట్టణములలో.

పైబ్రో
గర్భాశయ రోగనివారిణి
సర్వ గర్భాశయ వ్యాధులను పూర్తిగా పోగొట్టి, సత్సంతానమును కలుగ జేయుటలో మా పైబ్రో మిక్కిలి ఘనతవహించినది. అన్ని షాపులలో దొరకును.
రు 2-8-0
KL
కృష్ణా లేబరేటరి
బెజవాడ

కుట్టుపని స్వబోధిని (తెలుగు)
'Self Tailoring and Cutting Teacher"
కొత్త పద్ధతిలో కత్తిరించి కుట్టు పామనులు గలది. ప్రతి దర్జీవారికి, స్త్రీలకు ముఖ్యము. 32 పేజీలు 36 పటములుగల పుస్తకము అ. 12 పోస్టుఖర్చులు అ. 5-మహారాజ పుస్తకశాల అరుణాచలమొదలీ వీధి, 26 బీటు, మద్రాసు.

లేదు. దానితాలూకు పీచుమాత్రం చేతిలో మిగిలివుంది! చేతిలో వున్న కొబ్బరిపీచు చూడగానే పెద్దగా ఏడు పొచ్చేసింది. కాయ లేకుండా పీచు తెచ్చినందుకు కోటయ్యస్వామికి ఎంత కోపం వస్తుందో? చేతిలోవున్న దాన్ని కిందపారేసి రెండు చేతుల్తో చెంపలు వేసుకొన్నాను.

చేతులు జోడించి—"కోటయ్యస్వామీ! వచ్చే పండక్కు తప్పకుండా రెండు కొబ్బరికాయలు తెచ్చిస్తాను. కోపం వుంచుకోక. మా అమ్మకు జ్వరం తొందరగా నయం చేయి స్వామీ!" పొంగి వస్తూన్న ఏడుపును ఆపుకుంటూ వణుకుతూన్న పెదాల్తో మెల్లిగా అన్నాను.

అంటూండగానే, నన్ను వెనక్కు నెట్టేశారు. సరిగా గుడిగంట కింద కొచ్చి పడ్డాను. అక్కడున్న వాళ్ళంతా వొకళ్ళ నొకళ్లు తోసుకుంటూ ఎగిరెగిరి గంట కొట్టూవున్నారు. అట్లా ఎగురుతూన్న వాళ్లల్లో వొకడు నామీద పడ్డాడు. అరుస్తూనే కింద పడిపోయాను.

అంతలోనే 'అమ్మో! నా బిడ్డా!' అంటూ నన్నెవ్వరో పైకెత్తుకొన్నారు. ఆ వత్తిడిలో నన్నెత్తుకుం దెవరో తెలియ లేదు. అయోమయంగా వుంది. ఆ ఎత్తుకుంది మాణిక్యం మాత్రం కాదు. అది యీమె కంటే లావుగా పొట్టిగా వుంటుంది. యీమె అంతా మా పిన్నిమాదిరిగా వుంది. మా పిన్ని అంతా యిట్లానే వుంటుంది.

జనాన్ని తప్పుకొని బయటికి తీసుకొచ్చింది. ఆమెవెంట యింకో మగమనిషి కూడా వున్నాడు. విడిచివున్న సవారి బళ్ల దగరకు తీసుకొచ్చి నన్ను కిందకు దించుతూ అంది—

"బిడ్డను అన్యాయంగాతొక్కేసేవాళ్లు"

"చూడు బాబూ! ఎవరితో వచ్చావ్! మీ వాళ్లెక్కడున్నారు" అని అడిగింది.

వెక్కి వెక్కి ఏడుస్తూ—"మాణిక్యం-" అన్నాను.

"ఊరుకో బాబూ! భయంలేదులే" అని ఆమె నా బుగ్గలు నిమిరింది. ఇంతలోకె యింకిద్దరు ఆడవాళ్లు అక్కడికొచ్చారు. జిందులో వొకావిడ—

"కాంతం!-ఎవరే ఆ పిల్లాడు?" అంది.

"ఎవరోనమ్మా! గుళ్లోమారుపడి పోయాడు. బిడ్డ అన్నుపట్టిపోయాడమ్మ పాపం!" అంది.

"ఇదిగో! అబ్బాయ్; ఏ వూరమ్మ మీది?" మగాయన అడిగాడు. చెప్పాను.

అయితే, మద్రాణ్ణి ఆవూరి బళ్లు ఎక్కడున్నయో కనుక్కొని వదిలేద్దాం. అన్నాడు.

అందుకామె—"అయ్యో! అదేమిటండీ? అలా అంటారూ! మనూరు తీసుకుపోయి తెల్లారి మనిషినిచ్చి పంపుదాం" అంది.

అందు కాయన ఆమె మీద కసురుకొన్నాడు. మా వూరిమీదుగా మంచాల అగ్రహారం పోతూన్న బండిదగ్గరకు తీసుకొచ్చి వొకామెకు అప్పచెప్పారు.

నన్ను బండిదగ్గరకు తీసుకెళ్తూ దోవలో పంచదార చిలుకలు కొనిచ్చింది కాంతం.

"చూడు కమలం! జాగ్రత్తగా తీసుకెళ్లి వాళ్లమ్మకు అప్పచెప్పు" అని ఆ కొత్తామెకు చెప్పింది.

వెళ్తూ—"నా బాబు కదూ!" అంటూ నా చెంపలు నిమిరి వెళ్ళిపోయింది.

"చూడు బాబూ! నీ పేరేమిటి?" నన్ను దగ్గరగా తీసుకొని తలనిమురుతూ అడిగింది ఆ కొత్తఆమె. ఆమె అంతా మా చిన్నత్తయ్యలా వుంది; సన్నగా, ఎర్రగాను. బిక్కుబిక్కుమంటూ కూర్చున్న నన్ను ఒళ్ళోకి తీసుకొని చాలా కబుర్లు చెప్పింది. పీసుమిఠాయి, ద్రాక్షపళ్ళు కొని పెట్టింది. కమలాన్ని చూస్తూంటే నాకు బలేసరదా పుట్టింది. చాలా యిష్టం అయింది. ఎంచక్కా మాటలు చెప్తూంది. ఏ దడిగినా కొనిపెట్టూంటేను, తగరం కాగితంలోవున్న చాక్లెట్ ఎంత బావుంది ఎప్పుడూ కమలత్తయ్యదగ్గిరే వుండిపోతే?

ఏం చిన్నత్తయ్య? పాడత్తయ్య. వాళ్ల చెట్టునున్న జాంకాయలు కూడా కోసుకోనివ్వదు. ఈ కొత్తఅత్తయ్య ఎంత మంచిది.

తర్వాత, కమలం అత్తయ్య నన్ను బొమ్మల దుకాణం దగ్గిరకు తీసుకెళ్ళి రాధాకృష్ణుడి బొమ్మకొని పెట్టింది. తిరిగొచ్చేప్పుడు అత్తయ్యకు రంకులరాటం చూపిస్తూ అడిగాను.

"అది నువ్వెప్పుడన్నా ఎక్కావా అత్తయ్యా?"

"ఛీ! పాడు మనం ఎక్కకూడదు."

"అయితే, మాణిక్యం, నేనూ, మరేమన్నా వెంకటేసుగాడు ఎక్కేంగా మరి!"

"వాళ్ళేమో అలగావాళ్ళు; అందుకని ఎక్కేరు."

"మనం అలగా వాళ్ళంకాదా?"

"ఊహుం" నాబుగ్గగిల్లుతూ, నవ్వుతూ అంది.

"అదెక్కి తిరుగుతూంటే ఎట్లావుంది?" అడిగింది అత్తయ్య.

"అబ్బో! బలే బాగుందిలే! గిర్రున తిరుగుతూంటే, ఎంత బావుంటుందనుకున్నావ్? మాణిక్యానికేమో భయ

మేసి వెంక లేసుగాడ్ని వాలేసుకొంది." హి - హీ అని యికిలించాను.

"అలాగా?" రాగం తీస్తూ అంది అత్తయ్య కళ్లుతిప్పుకొంటూ.

"అత్తయ్యా! నీకూ డా రంకులరాటం ఎక్కాలనిపించడం లేదు."

"ఊఁ" అని తల తిప్పింది.

"అయితే, ఎక్కుదాం రా..."

"ఛీ! తప్పు! మీ మామయ్యచూస్తే వూరుకోడు. అసలు మనం ఎక్కకూడదని చెప్పలా." తిరిగి బండిదగ్గరకొచ్చాం. మా వెనకాలే నలుగురైదుగురు మగాళ్లుకూడా వచ్చారు.

"వాళ్ళంతా మన బండిలోనే వస్తారా అత్తయ్యా!" ఆ మాటకు అత్తయ్యకు కోపంవచ్చినట్టుంది. నా నోరు తనచేత్తో మూసింది.

"వాళ్లెవరో రౌడీ వెధవలు! ఆడాళ్ళు కనపడ్తే సరి! వెంటపడ్తారు."

"అందమైన ఆడవాళ్ళు కనపడ్తేనే..." అందులో వొకడన్నాడు. మిగతా వాళ్ళంతా పగలబడి వెకిలిగా నవ్వేరు. వాళ్లూ మాబండికి కొంతదూరంలోనుంచుని అత్తయ్యవైపే చూస్తున్నారు. అందులో వొకడు నన్ను రమ్మని చెయ్యివూపేడు కూడా.

అత్తయ్యా నేనూ బండెక్కి జల్లలో కూర్చున్నాం. ఆమె ఏదో అడుగుతూంది. నే నేదో చెప్తున్నాను. అత్తయ్య మధ్య మధ్య సవారికంతలోగుండా బయటికి చూస్తూంది. చీకటి పడ్తోంది. నాకు వళ్ళంతా నొప్పులుగావుంది. నిద్రముంచు కొస్తూవుంది. జల్లచెత్తలో తలపెట్టుకొని పండుకొన్నాను. అత్తయ్య నాతల తన వళ్ళోకి తీసుకుంది. అత్తయ్య వళ్ళో హాయిగా కునుకు పడ్తూంది.

ఇంతలోనే వొకాయన బండిదగ్గర కొచ్చాడు.

"ఇంతసేపెక్కడున్నారండీ?"

అత్తయ్య అన్నది వినిపించుకోకుండానే ఆయన విసురుగా అన్నాడు.

"బండి వదలి వెళ్ళొద్దని చెప్పలా నీకు?"

"నే నెక్కడికి వెళ్లానండీ—" దీర్ఘం తీస్తూ అంది అత్తయ్య.

"పైగా అబద్ధాలు కూడాను. నీవు బొమ్మలదుకాణం దగ్గర్నుంచి వస్తూంటే నే చూడలా?"

"అయ్యొయ్యో! ఖర్మ; అదటండీ. ఈ అబ్బాయికో బొమ్మకొనిద్దామని—"

"ఏ అబ్బాయికి?" అని తనంటూంటే నా బొమ్మ లాక్కుంటాడేమోనని భయం వేసింది. అత్తయ్య సాగురించి చెప్తూంటే 'వూ' కొట్టూ ఆయన బండికట్టాడు.

"అందుకేనా? సొంత కొడుకులా వళ్లో పండుకోబెట్టుకొన్నావ్?" ఎడ్లను అదిలిస్తూ అన్నాడు. నన్ను అత్తయ్య వళ్ళోంచి లాగేస్తాడేమో నని భయం వేసింది. ఆమె వళ్ళోంచి లేచి, దూరంగా జరిగి పడుకుందామని కదిలాను.

త్తయ్య నన్ను అదిమిపట్టుకొని, నా వె , వెన్ను నిమురుతూ అంది—

"ఎవరి బిడ్డయితే నేమండీ? రత్నంలా వున్నాడు. ఆ మహాజన సముద్రంలో పడి ఒంటరిగా ఎంత అవస్థపడ్డాడో ఏమో పాపం. ఏడ్చీఏడ్చీ కళ్లన్నీ వాచిపోయినై. వళ్లు కూడా వెచ్చగా వుంది. పాపం వాళ్ళమ్మ ఎంతగా ఎదురుచూస్తూందో బిడ్డ కోసం..."


బండి రోడ్డుమీద దడదడా శబ్దంచేస్తూ పోతూంది. ఇంటిముఖం పట్టిన జనం ప్రభల వెంట నడుస్తూ రొదచేస్తూన్నారు. "హర హరా! చేదుకో కోటయ్యా..." కొత్త అత్తయ్య వళ్లో వెచ్చగా నిద్రపట్టింది.

* * *

మహాశివరాత్రి! మహాశివరాత్రి! పదిహేను సంవత్సరాలకాలం తెరల వెనక దాగివున్న ఆనాటి అనుభూతులు స్ఫురణ


# శ్రీ అంబాళ్

## ఆఫీసరన్ నస్యము




1 తులము టిన్నులలో అన్ని చోట్ల దొరుకును.

## శ్రీ అంబాళ్ అండు కంపెనీ,


తపాలు పెట్టె నెం. 8. మదరాసు.


## శతమూలికాదిలేహ్యము

లోహాభ్రకసింధూరముతో సహా సేవించిన సమస్తసుఖవ్యాధులు, ఎఱుపు తెలుపు మచ్చలు, బగ్గలు నపుంసకత్వము నివారించి వీర్యవృద్ధి, బలము, నరముల పటుత్వము కలుగజేయును స్త్రీలబుతుశూలలు, కుసుమరోగములు, నష్టసంతానము నివారించి మంచిసంతానము కలుగజేయును. 40 దినములకు మందు రు 18.

## శ్రీ భుజంగరాయ వైద్యశాల

తాళ్ళరేవు, తూర్పు గోదావరి జిల్లా.





కొచ్చి హృదయం స్పందించిపోతూంది. వెళ్లాలి! వెళ్లాలి...కోరిమీద తిరునాళ్లకు—కోటప్పకొండ, గోవాడ, కొత్తపల్లి, అరవపల్లి, మోపిదేవి, శ్రీశైలం—వెళ్లాలి. వెళ్ళి ఆ కదలిన, జనసమూహంలో కలిసిపోవాలి. ప్యారీ బిల్డింగ్, లైట్‌హౌస్, చైనాబజారుకు దూరంగా – ఇంకో దూరంగా పారిపోవాలి. రెండువందల ఏభైమైళ్లలో జరుగుతూన్న కోరి తిరనాళ్లో కలిసిపోవాలి! హృదయంలో ఎదో తెలియని ఆవేదనా, మూగబాధ,మంటా నన్ను వేధిస్తున్నాయ్!

ఆరోజంతా పిచ్చెత్తిన వాడిలా తిరిగాను—ఒలంపిక్ స్పోర్ట్సు జరుగుతూన్న స్టేడియంకు వెళ్ళాను. పరుగుపందెంలో వెనక పడ్డవాణ్ని చూసి యువతులంతా, చప్పట్లు చరుస్తూ అవహేళన చేస్తున్నారు. ఆవాతావరణంలో వొక్కక్షణం వుండలేకపోయాను. లేచి వెళ్ళాను. మెరీనా క్యాంటిన్, స్విమ్మింగ్ పూల్, శాంథోమ్ బీచ్, మౌంట్‌రోడ్డు, పాండీ బజారు, తైనాంపేట, చైనాబజార్, తంబుచెట్టిస్ట్రీట్, లాయడ్స్‌రోడ్, వాహినీ స్టూడియో—ఎక్కడా లేదు, ఆ జీవితం. లేదు ఆ ఆనందం. అంతా అబద్ధం – కృత్రిమం...

తిరిగిన కొద్దీ నాలోని బాధ పెరిగిపోతూంది. సాయంకాలం అయిపోతూంది. చీకటి పడ్తూంది. తిరునాళ్లకు వెళ్ళినజనమంతా యిప్పటికప్పుడే, తిరిగి యింటికి వస్తూవుండొచ్చు! మోకాళ్ళవరకూ ఎర్రదుమ్ముకొట్టుకొని చెరుకుగడలు భుజాన వేసుకొని వస్తూవుంటారు. తమ తమ అనుభవాల్ని వొకళ్ళకొకరు అమాయకంగా చెప్పుకుంటూ వస్తూవుంటారు.

ఈపాటికి మాణిక్యంకూడా యింటికి వస్తూవుంటుంది. వెంకటేసుగాడు యీసారి కూడా రూపాయి యిచ్చాడా? మాణిక్యం యీసారి రంకులరాటంలో—గుర్రమెక్కిందో, వుయ్యాలే ఎక్కిందో, విమానమే ఎక్కిందో? కోటిగాడు కోటప్పకొండకే వెళ్ళుంటాడా?

కాంతం యీసారికూడా అలాగుళ్లో గంటమోగించిందా? కిందపడి పోతూన్న ఎవర్ని పైకి తీసుకుని ఎత్తుకుందో?

కమలత – కొత్త అత్తయ్య – తిరుగుతూన్న రంకులరాటాన్ని ఎంతదిగులుగా చూసిందో? బొమ్మలకొట్టుకెళ్లి వస్తూంటే మళ్ళీ మగాళ్ళు వెంటపడ్డారా? ద్రాక్షపళ్ళు, రాధాకృష్ణుడి బొమ్మను కమల అత్తయ్య యీసారి ఎవరికియిచ్చిందో? వళ్ళో తలపెట్టుకొని పండుకుంటే భర్త యీసారికూడా అంత అసూయగా, మాట్లాడేడా? వెళ్ళాలి! కోరితిరనాళ్ళకే వెళ్ళాలి; వెళ్లిచూడాలి—మాణిక్యం – కాంతం – కమలం – అందర్నీ చూడాలి. ఈసారి తిరునాళ్ళకు ఎంతమంది – మాణిక్యం – కాంతం – కమలం – లు వచ్చారో?

తిరునాళ్ళంటే కదిలిన స్త్రీహృదయం—అర్పించబడిన స్త్రీహృదయమే నేమో?

ఆ తిరునాళ్ళకేపోవాలి. పోయి, స్త్రీ హృదయం – ప్రేమ,–కరుణ,–వాత్సల్యం,–సానుభూతి – మాతృత్వం – అందుకోవాలి. అందుకొని అనుభవించాలి. ఆనందించాలి. ఆ కదలిన మహా సమూహంలో కలిసిపోవాలి. పొంగిపొరలే ఆ ఆనంద సముద్రంలో మునిగిపోవాలి. వికసించిన స్త్రీ హృదయంలో దాక్కోవాలి. చేతులు చాచిన స్త్రీ వొడిలో వెచ్చగా నిద్రపోవాలి...

సెంట్రల్‌స్టేషన్‌కు పరుగెత్తి వెళ్లాను. అప్పుడే కలకత్తామెయిల్ నల్లటి పొగ వదలి, స్టేషన్‌పై చిమ్మచీకటిని కలిగిస్తూ ప్లాట్‌ఫారం వదిలేసి పోతూంది.

ఇంజన్ డ్రైవర్ విప్పుతూన్న పంది ళ్ళనూ, ఎత్తివేస్తున్న దుకాణాల్ని, మాణిక్యం, కాంతం, కమలం తిరిగి నడిచిన – ఆ ప్రదేశాన్ని – ఆక్యారీ దిబ్బల్ని బహుశః చూస్తాడు. ఎంతఅదృష్టవంతుడు? ఇక నాకు మిగిలింది – కోరి తిరనాళ్లకు 250 మైళ్ళ దూరంలో – యీరాక్షస నగరంలో మహాశివరాత్రిని కాళరాత్రిగా తెల్లార్చుకోటమేనా? మనసులోని అత్తయ్యను మనసులో నే చూసుకోవాల్సిందేనా? ★

నేనే స్వాస్థ్య అంటే
బిడ్డలకొట్టే అనాస పిట్ట
రూపుల్నిఅంతర్ధానం చేస్తా
పెద్దలకొట్టే పరిణామ సూలల్ని
పరుగెత్తిస్తా (నేను కావాలంటే)
తాలేటి ఆంజనేయులు & సన్స్
మారుటేరు, ప. గో. జిల్లా

కాశ్మీర్
అన్నిదగ్గులకు అమోఘమైనది
గిరిజా & కో., రాజమండ్రి